పోరు బాటలో..

కేంద్రం విధానాలతో వ్యవసాయ రంగం కుదేలు

మాట్లాడుతున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

దుమ్ముగూడెం, జూలై 8: కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం కుదేలైందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని గంగోలు గ్రామంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా 2వ మహాసభ సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని కార్పోరేట్ రంగం చేతుల్లో పెట్టేందుకు కుట్రలు పన్నిందని విమర్శించారు. రైతులను విస్మరించిన ఏ నాయకులకైనా అధికారం కోల్పోవడం తప్పదన్నారు. నాయకులు రావులపల్లి రవికుమార్, ఎల్లా రెడ్డి, సాబీర్‌పాషా, బ్రహ్మం, నరేంద్రకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్లకు, మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

భద్రాచలం, జూలై 8: బిల్ కలెక్టర్లకు, మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఎన్పీడీసీఎల్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డిని కలిసి యూనియన్ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం భద్రాచలం వచ్చిన ఆయనకు అన్ని సమస్యల మీద మాట్లాడారు. సీఎండీ సమస్యలపై సానుకూలంగా స్పందించారు. కొత్త జేఎల్ఎం రిక్రూట్‌మెంట్, ప్రమోషన్స్, బదిలీలపై ఆయన సానుకూలంగా స్పందించారని వారు వివరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూఈఈయూ – సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలగాని రమేశ్, బొల్లి వెంకటరాజు, 327యూనియన్ జిల్లా అధక్షుడు బీ రామకృష్ణ, కార్యదర్శి రాజేశ్, 1104యూనియన్ అధ్యక్షుడు హేమంత్, కార్యదర్శి మోహనరావు, ఉదయ్ రత్నకుమార్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న డీఎస్పీ సతీష్

పాల్వంచ, జూలై 8: జాతీయ భద్రత, కొత్త క్రిమినల్ చట్టాలపై పాల్వంచలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ బాలికల డిగ్రీ కాలేజీలో విద్యార్థినులకు సోమవారం డీఎస్పీ సతీష్ అవగాహన కల్పించారు. జూలై 1 నుంచి కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని చెప్పారు. వీటిని పరిచయం చేశారు. సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాము, స్వప్న, కళాశాల ప్రిన్సిపాల్ యశోద, ఏవో కృష్ణ, అధ్యాపకులు అనురాధ, సునీత తదితరులు పాల్గొన్నారు.

'నీట్ రద్దు చేయాలి'

ఇల్లెందు రూరల్, జూలై 8: నీట్‌ను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం ఇల్లెందులోని ఇప్టూ కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మోకాళ్ళ రమేష్, ధనసరి కుమారి, తుడుం వీరభద్రం, నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని ధర్నా

పాల్వంచ, జూలై 8 : వ్యవసాయ కార్మికులకు రోజువారీ కూలి రూ.600 చొప్పున చెల్లించాలని, ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత వ్యవసాయ కార్మికులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయిని రాజా, గోకినపల్లి ప్రభాకర్, బొర్రా వెంకన్న, నూనా భాస్కర్, మాచర్ల సత్యం, బానోత్ ధర్మా, నిమ్మల రాంబాబు, పి.లక్ష్మణ్, నాగేశ్వరరావు, రామారావు, పూనెం రమేశ్, సాయి, శాంతయ్య, నీలం భాస్కర్, వేల్పుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: మాట్లాడుతున్న సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు

టేకులపల్లి/జూలూరుపాడు, కొత్తగూడెం అర్బన్, జూలై 8: సాగు నీళ్లు కావాలని.. రైతు భరోసా ఇవ్వాలని.. రుణ మాఫీ చేయాలని రైతులు; వేతనం పెంపు.. ఇతర ప్రయోజనాలపై ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీలు పోరు బాట పట్టారు. ఇతర వర్గాలకు చెందిన ప్రజలు కూడా తమ తమ సమస్యలపై రోడ్ల పైకి వస్తున్నారు. కాంగ్రెస్ సర్కారుపై కన్నెర్ర చేస్తున్నారు.

టేకులపల్లిలో ధర్నా

టేకులపల్లి, జూలై 8: సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి గ్రామంలోని సాగు భూములకు ఇవ్వాలన్న డిమాండుతో సీపీఐ–ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రైతులు సోమవారం టేకులపల్లిలో ధర్నా చేశారు. మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లా అశ్వాపురం కుమ్మరికుంట దగ్గర మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్టు నీళ్లను రీడిజైన్ పేరుతో ఖమ్మం జిల్లాకు తరలించడం సరికాదని అన్నారు. పాత డిజైన్‌తోనే సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామాలకు అందించాలని కోరారు. నాయకులు ఇర్ఫాన్, వెంకన్న, సాలి, చుక్క, రుక్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో ధర్నా

జూలూరుపాడు, జూలై 8: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చినట్లుగా రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలని, రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు తహసీల్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. రైతులను, ఆసరా పింఛన్‌దారులను, నిరుద్యోగులను మోసగిస్తున్నదని ధ్వజమెత్తారు. రైతుల రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ స్వాతిబిందుకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాదినేని సతీష్, నున్నా రమేష్, సిరిపురపు ప్రసాద్, భూక్యా రమేష్, పుల్లారావు ,రామారావు, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: ధర్నా చేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

కొత్తగూడెంలో ధర్నా

కొత్తగూడెం అర్బన్, జూలై 8: తమకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఇతరత్రా ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి మాట్లాడుతూ.. జిల్లాలోని ఎమ్మెల్యేలంతా సీఎంతో మాట్లాడి, హామీల అమలుకు.. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నాయకులు పద్మ, సత్య, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం

పాల్వంచ, జూలై 8: లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని క్లబ్ నూతన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. శాస్త్రి రోడ్‌లోని సునీల్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా కేదారేశ్వరరావు, సెక్రటరీగా రేపాక ప్రసాదరావు, ట్రెజరర్‌గా ఎండీ రంజాన్, ఉపాధ్యక్షుడిగా అనుబ్రోలు రాంప్రసాద్, క్లబ్ గ్యాట్ జీఎస్‌టీ ఇన్‌చార్జిగా పఠాన్ దస్తేగిరి, జీఎల్‌టీ ఇన్‌చార్జిగా పాండురంగాచారి, జీఎంటీ ఇన్‌చార్జిగా గోడపర్తి రంగనాథాచార్యులు, డైరెక్టర్లుగా డాక్టర్ సుధాకర్‌రావు, సాంబశివరావు, ఎన్‌పీ నాయుడు, దారా నరసింహారావు, కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. వారిని కేటీపీఎస్ డిప్యూటీ ఇంజినీర్ చంద్రయ్య సన్మానించారు.

దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ

ఫిజియోథెరపీ చేస్తున్న జ్యోతి

జూలూరుపాడు, జూలై 8: స్థానిక పెండేల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరఫిస్ట్ జ్యోతి ఫిజియో థెరపీ చేశారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ప్రతి వారం నిర్వంచే శిబిరానికి వస్తున్న చాలా మంది చిన్నారుల పరిస్థితి మెరుగు పడిందన్నారు. సమ్మిళిత విద్య మండల రిసోర్స్ ఫర్సన్స్ రేగళ్ళ సాంబశివరావు, జక్కుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నేతాజీ పాల్గొన్నారు.

చెరువులో రెస్క్యూ ఆపరేషన్ డెమో

రెస్క్యూ ఆపరేషన్స్ డెమో పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 8: జిల్లాలోని నదీపరీవాహక, ముంపు ప్రాంతాల్లో జల ముప్పు ఏర్పడినప్పుడు తాము స్పందించే తీరుపై డెమోను డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డీడీఆర్ఎఫ్) బృందం సోమవారం ప్రదర్శించింది. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ఈ డెమోను దీనిని ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు పరిశీలించారు. చెరువులో మునిగిపోతున్న వ్యక్తులను రక్షించే విధానాన్ని బోటులో ప్రయాణిస్తూ వీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని ఎలాంటి విపత్కర రిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేకగా శిక్షణ పొందిన డీడీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని అన్నారు. ముఖ్యంగా గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలను రక్షించేందుకు ఈ బృందం నిత్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఆపరేషన్స్ ఆర్ఐ బోలెం రవి, సుజాతనగర్ ఎస్సై జుబేదా పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు

న్యాయమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

భద్రాచలం, జూలై 8: పట్టణానికి చెందిన న్యాయవాది, భద్రాచలం టైమ్స్ ఎడిటర్ కృష్ణ ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ చైతన్య మాట్లాడుతూ న్యాయవాది చేతులకు సంకెళ్లు వేయడం, న్యాయవాది పరువుకు, హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై హైకోర్టు, తెలంగాణ బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృత్తమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్, భద్రాచలం ఏఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ సభ్యులు పూసల శ్రీనివాసాచారి, ఎంవీ రమణ, విద్యాధరి, బండారు రమేశ్, పేరాల వెంకటేశ్వర్లు, ఎంవీ ప్రసాదరావు, పర్శిక సోమరాజు, అరుణ శ్రీ, సంధ్య, భరణి, కార్తీక్, కొర్సా నరేశ్, ప్రవీణ్‌కుమార్, సురేశ్, కొడాలి శ్రీనివాసన్, రావి రామ్మోహనరావు, రేపూరి జయరాజు, శ్రీమన్నారాయణ, ఆవులూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూలై 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ. 30లక్షలతో తయారు చేయించి, సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలను నిర్వహించారు. స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న 16మంది దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

పొంగి ప్రవహించిన సీతవాగు

నీట మునిగిన సీతమ్మ నారచీరెల ప్రాంతం

పర్ణశాల, జూలై 8: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల కు సంబంధించిన నారచీరెల ప్రాంతం సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నీట మునిగింది. రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులు నారచీరెల ప్రాంతం మునిగి ఉండటంతో చూడకుండానే వెనుతిరిగి వెళ్లిపోయారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

వినతులను పరిశీలిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, జూలై 8: భద్రాచలం నియోజకవర్గంలోని ఆదివాసీలు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావు పీవోకు తెలిపారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంతో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పీవోకు వినతి పత్రం అందజేశారు. పీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందజేస్తామన్నారు.

కలిసికట్టుగా గది నిర్మిస్తున్నారు..!

అశ్వారావుపేట రూరల్, జూలై 8: మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో రేషన్ షాపు లేదు. మూడు కిలోమీటర్ల దూరం లోగల పండువారిగూడెం గ్రామంలోని షాపు నుంచి రేషన్ సరుకులను ఒకేసారి పంచాయతీ ట్రాక్టర్‌పై తీసుకొచ్చి, వీధి వీధికీ వెళ్లి పంపిణీ చేసేవారు. వర్షాకాలంలో నిల్వ చేయాల్సొచ్చినప్పుడు గది లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి పరిష్కారంగా, గ్రామస్తులంతా కలిసి కొంత నగదు సేకరించారు. పోస్టాఫీస్ పక్కన గది నిర్మాణం చేపట్టారు. ఇది పూర్తయితే వర్షాకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీకి ఇబ్బంది ఉండదని వారు చెబుతున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్లేట్లు అందుకుంటున్న విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, జూలై 8: మండలంలోని మైలారం ఎంపీపీఎస్ విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బైర బోయిన వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు సతీష్‌కుమార్, డాక్టర్ సంతోష్‌కుమార్ కలిసి సోమవారం మధ్యాహ్న భోజన ప్లేట్లను అందించారు. హెచ్ఎం మోహన్‌లాల్, ఉపాధ్యాయులు సరియా, ప్రసూనరాణి తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెంలో జోరు వర్షం

చప్టా మీదుగా ప్రవహిస్తున్న వరద

కరకగూడెం, జూలై 8: మండలవ్యాప్తంగా సోమవారం జోరున వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, వాగుల్లోకి భారీగా నీరు చేరుతున్నది. చప్టాలపై నుంచి వరద నీరు ప్రవహిస్తున్నది.

బొగ్గు బ్లాకుల వేలం వద్దంటూ దీక్షలు

మణుగూరు టౌన్, జూలై 8: బొగ్గు బ్లాకుల వేలంపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, నాయకులు సోమవారం దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడారు. బొగ్గు బ్లాకులు ప్రైవేటుపరం కాకుండా అడ్డుకునేందుకు అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కుటుంబరావు, తోట రమేశ్, సర్వర్, ఆదర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, కొత్తపల్లి సీతారాములు, మాజీ కార్మికులు ఉమర్, రంగు ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు సీత్లా పండుగ

ఇల్లెందు రూరల్, జూలై 8: బంజారాల ఔన్నత్యాన్ని చాటేది సీత్లా పండుగ. ప్రతి ఆషాఢ మాసంలో పెద్ద పూసాల కార్తిలో మంగళవారం రోజున దీనిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ పండుగ ఈసారి దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలు ఒకే రోజున జరుపుకుంటున్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, జూలై 8: సీత్లా పండుగ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సోమవారం మండలంలోని దాస్‌తండాలోని స్వగృహంలో గిరిజన బంజారా నాయకులతో సమావేశమయ్యారు. పండుగ ఏర్పాట్లపై చర్చించారు.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో
State Top MPC 468/470 MD. Sana Thabassum H.T.No: 2444303039
State Top MPC 468/470 B. Mokshitha H.T.No: 2444303710
State Top MPC 468/470 N. Likitha H.T.No: 2444303008
State Top BIPC 438/440 Vonteddu Glory H.T.No: 2444303013
State Top CEC 489/500 MD. Arshiya Sultana H.T.No: 2444303054
MPC, BIPC, CEC, HEC, MEC E/M & T/M
అడ్మిషన్లు జరుగుచున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell: 9866810122, 9121183410

ప్రకటన

ఇందుమూలముగా నాకున్నయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, పాల్వంచ బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **చెన్నబోయిన లింగరాజు**, S/o: **సోమయ్య**, వయస్సు : 34 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇ.నెం. ఇ.నెం. 6-1-205, కొమ్ముగూడెం, పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనానూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రారు ఖమ్మం, సబ్ రిజిష్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాల్వంచ పట్టణ, కొమ్ముగూడెం యందు గల ఇంటి నెం. 6-1-205 (Ass.No. 1108010610) దాఖలా RCC బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ నివేశన స్థలం మొత్తం వైశాల్యం 200.00 చ॥గ॥ / 167.22 చ॥మీ॥, RCC బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం. 200.00 చ॥అ॥లు, డాక్యుమెంట్ నెం. : **2314/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : వీర్ల పద్మ గారి ఇల్లు, **పడమర** : గోళ్ళ సీతమ్మ గారి ఇల్లు, **ఉత్తరం** : రోడ్, సీతారాములు గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : మధు గారి ఇల్లు.
పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

భద్రాచలం, జూలై 8: తిమ్మంపేట, మంగళ గుట్టకు చెందిన 200ఆదివాసీ కుటుంబాలు తరతరాలుగా పోడు సాగు చేసుకుంటున్నారని, వారికి పోడు పట్టాలు ఇవ్వాలని సోమవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పులయ్య పీవోతో మాట్లాడుతూ 30ఏళ్లుగా తిమ్మంపేట, మంగళగుట్టకు చెందిన కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయని వారికి పట్టాలను అందజేయాలని కోరారు. ములకలపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో ఫారెస్ట్ అధికారులు పోడు సాగు చేసుకుంటున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గౌరి నాగేశ్వరరావు, నవీన్, నాగేశ్వరరావు, సుధాకర్, భద్రం, సాయిరాం, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పాల్వంచ రూరల్, జూలై 8: కిన్నెరసాని వాగు నుంచి సోమవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను రూరల్ ఎస్సై శ్రీనివాస్ సీజ్ చేశారు. డ్రైవర్ ప్రణయ్, యజమాని వినోద్‌కుమార్ పై కేసు నమోదు చేశారు.

21 కేజీల గంజాయి పట్టివేత

పట్టుబడ్డ గంజాయి, నిందితులతో త్రీ టౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైం, జూలై 8: కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు సోమవారం 21 కేజీల గంజాయిని, ఏడుగురు నిందితులను పట్టుకున్నారు. త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ తెలిపిన వివరాలు.. త్రీ టౌన్ ఎస్సై భట్టా పురుషోత్తం, తన సిబ్బందితో కలిసి సోమవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5.00 గంటల సమయంలో రైల్వే స్టేషన్ సమీపంలో పోలీసులను గమనించిన వ్యక్తులు.. రెండు కార్లలో పారిపోయేందుకు ప్రయత్నించారు. వాటిని పోలీసులు తమ వాహనంతో వెంబడించి అడ్డగించారు. ఆ రెండు కార్లలో 21 కేజీల గంజాయి దొరికింది. గంజాయిని స్వాధీనపర్చుకుని, కార్లలోని వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరిని బాదల్ రౌత్, ముమ్మడి విష్ణువర్ధన్, కాలువ వెంకటేష్, మహమ్మద్ సాదుల్, మోతే ఆకాశ్, నితీష్ యాదవ్ అలియాస్ మనో, తిరుపతి హరీష్‌గా గుర్తించారు. ఈ గంజాయిని హైదరాబాద్, సిద్ధిపేటలో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు వారు చెప్పారు. వీరిపై ఎస్సై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

విశ్వనాథంకు నివాళి

ఇల్లెందు రూరల్, జూలై 8: మండలంలోని కొల్లాపురంలో సోమవారం ఇప్టూ నాయకుడు ఎల్.విశ్వనాథం సంతాప సభ జరిగింది. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మెకాళ్ళ రమేష్, ఇప్టూ నాయకులు రావూరి ఉపేందర్‌రావు, సారంగపాణి, కుంజా రామచందర్, విష్ణు, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

ఉపాధ్యాయుడిని ఊరేగిస్తున్న గ్రామస్తులు

దుమ్ముగూడెం, జూలై 8: మండలంలోని అచ్యుతాపురం ఉపాధ్యాయుడు ప్రభాకర్ ఇటీవల ఉద్యోగోన్నతితో పర్ణశాల పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆయనను అచ్యుతాపురం గ్రామస్తులు ఊరేగించి, సన్మానించి వీడ్కోలు పలికారు. తొలుత ఆయనను గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగస్తులు గ్రామ శివారు నుంచి భాజా భజంత్రీలతో బాణసంచా కాల్చి కారుపై పూల వర్షం కురిపిస్తూ సన్మాన వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా తనదైన ముద్ర వేసి అక్కడి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, ఎంఈవో సమ్మయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం రామారావు, ఆశ్రమ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం నాగమణి, అచ్యుతాపురం పాఠశాల హెచ్ఎం మేరీ కుమారి, గ్రామపెద్దలు తెల్లం ధర్మయ్య, సోయం కామరాజు, సోందె మల్లూరు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

పర్ణశాల, జూలై 8: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి